ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 23
సంచిక : 23
పేజీలు : 3

శుక్రవారం, ఆగస్టు 22, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## యూరియా అందుబాటులో ఉంచాలి

**- మాజీ ఎంపీ నామ**



**టీ మీడియా,ఆగస్టు21,ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా చూడాలని, యూరియా నిల్వలు కావాల్సిన మేర అందుబాటులో ఉంచి రైతులకు సకాలంలో అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక రైతు బిడ్డగా ఖమ్మం ప్రజల దీవెనలతో తనను రెండు సార్లు పార్లమెంట్‌కు పంపించినప్పుడు పార్లమెంట్‌లో రైతుల సమస్యల కోసం పోరాటం చేశానని అన్నారు. నాడు పార్లమెంట్ సాక్షిగా యూరియా లభ్యత విషయమై పలు లిఖిత పూర్వక ప్రశ్నలు సంధించడం జరిగిందన్నారు.

మిగతా 2లో

# నిరుటిలెక్కుండదు

## మేడారం జాతర నిధులొచ్చేశాయ్?

**-150 కోట్లు కేటాయించిన ప్రభుత్వం**

**-సీఎం, డిప్యూటీ సీఎంకు సీతక్క ధన్యవాదాలు**



**టీ మీడియా,ఆగస్టు21,ములుగు బ్యూరో :** వనదేవతలు సమ్మక్క, సారలమ్మ మహాజాతర వచ్చే సంవత్సరం జనవరి 28 నుంచి 31 మధ్య జరగనుంది. ఈ 4 రోజుల పాటు జరిగే జాతరను పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈసారి భారీగా నిధులు మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సీతక్క మేడారంలో శాశ్వత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించడంతో ఈసారి గతంతో పోల్చితే రెండింతల నిధులు మంజూరయ్యాయి. నిధుల రాకతో పనులు ఊపందుకోనున్నాయి.

**సీఎం, డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు**

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామని అన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క, సారలమ్మ జాతరని, ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేసిందని వివరించారు.

**శాంతిభద్రతల పర్యవేక్షణకు రూ.14.50 కోట్లు**

మహాజాతర విజయవంతంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణ చాలా కీలకం. ఇందుకోసం రూ.14.50 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. భూపాలపల్లి, హనుమకొండ, కాటారం, ఏటూరునాగారం నుంచి మేడారం వెళ్లే మార్గాలన్నింటిలో భారీ స్థాయిలో పోలీసులను మోహరించనున్నారు. వచ్చే భక్తులకు రవాణా, భోజన, విడిది సౌకర్యాలు కల్పించేందుకు ఈసారి అదనంగా రూ.2 కోట్లకు పైగా నిధులు కేటాయించారు.

**ఈసారి నిధులు రూ.150 కోట్లు**

జాతర మొదలైన 4 రోజుల వ్యవధిలోనే అమ్మవార్లను దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఎక్కువ మంది సొంత వాహనాల్లో వస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధాన రహదారుల విస్తరణకు ఆ ర్ అం డ్ బీ శాఖకు రూ.9.95 కోట్లు, మేడారంతో పాటు పరిసర గ్రామాల్లో ప్రధాన, అంతర్గత మార్గాల విస్తరణకు పంచాయతీరాజ్ శాఖకు రూ.51.30 కోట్లు కేటాయించారు.తాగునీటి సరఫరాలో అనేక లోపాలు తలెత్తుతున్నాయి. డైరెక్టు పంపింగ్ ద్వారా శుద్ధ జలాలు అందించడంతో నీరు వృథాకావడంతో చాలా చోట్ల పరిసరాలు బురదమయంగా మారుతున్నాయి. ఈసారి ట్యాంకుల ద్వారా నీటిని పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందుకు రూ.5 కోట్లు మంజూరు చేశారు.భక్తులందరూ మేడారంలో ఒక రోజు విడిది చేయడం, వంట చేసుకోవడం, సామూహికంగా భోజనాలు చేయడం ఓ ఆనవాయితీ. ఈ క్రమంలో జాతర పరిసరాల్లో టన్నులకొద్దీ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వీటిని సేకరణకు వందల సంఖ్యలో యంత్రాలు, వేల

మిగతా 2లో

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-24 గంటలు అందుబాటులో ఉండాలి..**

**-ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**టీ మీడియా,ఆగస్టు21,కొత్తగూడెం** :ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులనుజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణి స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు., ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వానికి అండగా ఉండాలి

**-మంత్రివర్యులు పొంగులేటి**

**-భూ భారతి ద్వారా శాశ్వత పరిష్కారం**

**టీ మీడియా,ఆగస్టు21,పాలేరు ప్రతినిధి:** పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిఅన్నారు.మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.సుబ్లేడ గ్రామంలోని

మిగతా 2లో

## పుణ్యాభివృద్ధికి మైలురాయిగా ఏటిసి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**టి మీడియా, ఆగస్టు 21,పినపాక ప్రతినిధి:** ఏ టి సి శిక్షణ కేంద్రాలు యువతలో నైపుణ్యాన్ని పెంపొందించి, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.గురువారం బూర్గంపాడు మండలంలోని కృష్ణసాగర్ ఐటిఐ లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధునిక పరికరాలు, శిక్షణా ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్ విభాగాలు మరియు తరగతి గదులను పరిశీలించారు.తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పొందుతున్న శిక్షణ, సదుపాయాలపై స్పందనలు అడిగి తెలుసుకొని, మరింత కృషి చేసి మంచి అవకాశాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు నేర్చుకుంటున్న పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ పద్ధతులు, భవిష్యత్తు ప్రణాళికల గురించి ప్రశ్నలు అడిగి వారిని ప్రోత్సహించారు. తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, స్మార్ట్ బోర్డులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందుతున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి ఎదగాలి అని పిలుపునిచ్చారు.ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి మరియు ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ టి సి. వంటి శిక్షణా కేంద్రాలు ఈ దిశగా మైలురాయిగా నిలుస్తాయని అన్నారు.ఈ కేంద్రంలో మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్



డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్డ్ సి ఎన్ సి. మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. ఒక్కో కోర్సుకు 20 నుండి 40 సీట్ల వరకు, ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు వ్యవధి కల్పించబడిందని తెలిపారు. కనీస అర్హత పదవ తరగతి

మిగతా 2లో



## నానో యూరియా తో అధిక లాభం

### వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**టీ మీడియా,ఆగస్టు21, సింగరేణి (కారేపల్లి) :**
నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు ఉన్నాయని కారేపల్లి మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్‌కుమార్ అన్నారు. గురువారం కారేపల్లి సోసైటీ కార్యాలయంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్నీ నిర్వహించారు. పంటలకు నానో యూరియా స్పే చేయటం ద్వారా ఆకు ద్వారా మొక్కకు అందుతుందన్నారు. దీని వలన నత్రజని మొక్కలకు పుష్కలంగా అందుతుందన్నారు. యూరియా ద్వారా నత్రజని అందించే పక్రియ తో 50శాతం నత్రజని గాలిలో కలిసి వృధ్ధా అవుతుందన్నారు. నానో యూరియా స్రే తో తక్కువ ఖర్చు అవుతుందన్నారు. నానో యూరియా లిక్విడ్ లో పురుగుమందు కలిపి స్పే చేసుకోవచ్చన్నారు. యూరియా కొరత లేదని, రైతులు యూరియాను అధికంగా నిల్వ చేసుకోవద్దాన్నారు. మండలంలో యూరియా సేల్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాలతో పంట చేలలో నిల్వ ఉన్న నీటిని తొలగించుకోవాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్నపంటల ప్రాధమిక సర్వే చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎస్‌కె.మున్నీ, సోసైటీ కార్యదర్శి బోల్లు హనుమంతరావు,ముళ్ళ సురేష్,డి నాగేశ్వరరావు,డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ

### -ముదిగొండ ఎంపీఓ వాల్మీకి కిషోర్

**టీ మీడియా,ఆగస్టు 21, ముదిగొండ :**
ముదిగొండ మండల కేంద్రంలో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్ మరియు హాస్టల్ నందు ముదిగొండ మండల ఎంపీఓ వాల్మీకి కిషోర్ గురువారం ఆకస్మిక తనిఖీ జరిగింది. హాస్టల్ వసతులను, వంట గదులను తనిఖీ చేయడం జరిగినది. పరిశుభ్రం, వైద్య సదుపాయాలు మరియు ఆహార విషయాల గురించి వివిధ విషయాలలో హాస్టల్ వార్డెన్ లను సమాచారం అడిగి తెలుసుకుని విద్యార్థులకు వడ్డించి విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేసి, విద్యార్థుల హాజరు పట్టిక, బోజన మెనూను మరియు ఆహార పదార్థాలను పరిశీలించడం జరిగింది.

## భద్రత, బందోబస్తు కొరకే ఆన్లైన్ నమోదు

### పోర్టల్ ద్వారా వివరాలను నమోదు

**టీ మీడియా,ఆగస్టు 21, ముదిగొండ :**
పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని, ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఖమ్మం రూరల్ %ూజూ%, శ్రీ %దీ%. తిరుపతి రెడ్డి తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని, అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ ద్వారా %http://policeportal.tspolice.gov.in% nHû %site% నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు



# క్రీడాకారుడికి ఆర్థిక చేయూత



**టి మీడియా, ఆగస్టు 21,పినపాక ప్రతినిధి:** పేదరికంలో ఉన్నప్పటికీ క్రీడల్లో రాణిస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పినపాక మండలానికి చెందిన ఆదివాసీ యువకుడు దబ్బగట్ల లోకేష్‌కు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్యరామ్ అండగా నిలిచారు. పాండిచ్చేరిలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు హాజరు కావడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లోకేష్‌కి గురువారం సూర్యరామ్ 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.కిన్నెరసాని స్పోర్ట్స్ పాఠశాలలో అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్న లోకేష్ అండర్-14 విభాగంలో తన సత్తా చాటాడు. హన్మ కొండ, జార?ండ్‌లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచాడు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పేదరికం కారణంగా జాతీయస్థాయిలో తెలంగాణకు పేరు తీసుకురావాలన్న తన కల ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశాడు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్యరామ్ వెంటనే స్పందించి లోకేష్‌కి ఆర్థిక సాయం అందించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంలో తమ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని సూర్యరామ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. లోకేష్‌ను ఇతర క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని, జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సకాలంలో సాయం అందించిన సూర్యరామ్‌కు లోకేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయంతో లోకేష్ ఇప్పుడు ధైర్యంగా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి సిద్ధమయ్యాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం,సూర్యన్న టీం సభ్యులు పినపాక పట్టి నగర్ సతీష్, భాను,పొనుగోటి చందర్రావు, అచ్చా నవీన్, జరుపుల రాము నాయక్, కోడిరెక్కల సాయి కుమార్, కల్తీ ప్రభాకర్, అత్తె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి అప్గ్రేడ్ చేసినందుకు ధన్యవాదములు

**టీ.మీడియా,ఆగస్టు21,చింతూరు:**
చింతూరు ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా అప్గ్రేడ్ చేయించడం లో కృషి చేసిన గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యశాఖ మంత్రివర్యులుకు సత్య కుమార్ యాదవ్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శీలం తమయ్య, కారం సత్యవతి ధన్యవాదములు తెలియచేశారు, 2018లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చే 30 పడకల ఆసుపత్రిగా ప్రారంభించి నేడు చింతూరు డివిజన్ ప్రజలకు సేవలు అందిస్తూ వంద పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయిన సందర్భంగా మాజీ తెలుగుదేశం అధ్యక్షులు ఇల్లా చిన్న రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. చింతూరు డివిజన్ అభివృద్ధి చేయడంలో తెలుగుదేశం పాత్ర చాలా కీలకమైంది అని రాబోయే రోజుల్లో కూడా చింతూరు డివిజన్ ను మరింత అభివృద్ధి చేయడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్ నాయకత్వంలో రంపచోడవరం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు ఎస్. ఏ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - వరదను పరిశీలించిన తహసిల్దార్

**టి మీడియా, ఆగస్టు 21,పినపాక ప్రతినిధి**
:భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం రెండవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నందున, మండలంలోని గోదావరి ఊపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మణిధర్, సీఐ అశోక్ రెడ్డి ప్రజలకు సూచిస్తున్నారు. గురువారం ఉదయం నుండి ముంపు ప్రాంతాల లో రెవెన్యూ, పోలీస్ అధికారులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. బట్టీల గుంపు పంచాయతీలోని బట్ట మల్లయ్య గుంపు, అమీర్ధ సమీపంలోని రాంనగర్, ఆనందాపురం, నెల్లిపాక బంజర గ్రామాల లోతట్టు ప్రాంతాలకు గోదావరి వరద నీరు చేరడంతో, ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులు తెలియజేశారు. రామచంద్రాపురం సమీపంలోని కడియాల బుడ్డి వాగు వద్ద, మొండికుంట - సారపాక ప్రధాన రహదారిపై వరద నీరు చేరడంతో, ఆ రోడ్డు నుండి వెళ్లే బస్సులను మొండికుంట నుండి భద్రాచలం క్రాస్ రోడ్ మీదుగా దారి మళ్లించారు. ఇంకా వరద పెరిగే అవకాశం ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలు పశువులను మెరక ప్రాంతాలకు తరలించాలని, ఇంట్లో ఉన్న ఖరీదైన వస్తువులను సర్దుకొని పునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు.





## మాజీ జడ్పీటీసీ జన్మదిన వేడుకలు

**టి మీడియా, ఆగస్టు 21, భద్రాచలం:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజవర్గంలో గురువారం ములకలపల్లి మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్, బస్టాండ్, అనాధ శరణాలయం నందు రెండువందల మంది పేద ప్రజలకి భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంజి మంచి స్నేహశీలి, మృదుస్వభావి, సేవతత్పరు డని,నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తి అని, చాలా మంది పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు అనేకం జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గారావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోదాస్ కనకరాజు, టౌన్ ప్రెసిడెంట్ ముద్దంగల రామకృష్ణ,కట్ట కిరణ్, ఇడగోటి శ్రీను, సంతోష్, రాకేష్, లాజర్,బాలరాజు, మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

### -జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

**టీ మీడియా,ఆగస్టు 21, ముదిగొండ :**



ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం, ఖానాపురం,పండ్రేగుపల్లి తదితర గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు అవగాహన కల్పించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మరియు గ్రామాలలో చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, జ్వరాల సర్వే, డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస యోజన, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మొదలగు వాటి పై సమీక్ష నిర్వహించి పురోగతి సాధించుటకు పలు సూచనలను తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీవో వాల్మీకి కిషోర్, మరియు హౌసింగ్ ఏఈ సతీష్, గ్రామ కార్యదర్శి డి సురేష్, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజ్గర్, సీహెచ్ నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

**టి మీడియా, ఆగస్టు 21,భద్రాచలం:**



భద్రాచలం పట్టణంలోని గోదావరి పరివాహక ప్రాంతాలైన రామాలయం టెంపుల్ , కరకట్ట, స్లూయిస్, కునవరం రోడ్లో నూతన కరకట్ట పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట పర్యటించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి గోదావరి వరద నీరు ఊర్లోకి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు